క్లుప్తంగా

నిత్యాన్నదానం ప్రారంభం



అన్నదానం ప్రారంభిస్తున్న కొత్వాల

పాల్వంచ: పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారులకు నిర్వహించే నిత్యాన్నదాన కార్యక్రమాన్ని శనివారం డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... నిత్యాన్నదానం జనవరి 1 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు వెంపలి సత్యనారాయణ, బండెల శ్రీనివాస్, మిరియాల కమలాకర్, రాంబాబు, సంతోష్, భాస్కర్, లక్ష్మణ్, శంకర్ మణి, బీవీఆర్, వేమారెడ్డి, చారి పాల్గొన్నారు.

మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌కు సన్మానం

సుజాతనగర్: రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావును కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా ఎన్నికై తొలిసారి సుజాతనగర్‌కు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ నివాసంలో సన్మానించారు. సొసైటీ చైర్మన్ మండె హనుమంతరావు, నాయకులు మోహనరావు, కోటేష్, నాగేశ్వరరావు, నాగార్జున్, రాజేంద్రప్రసాద్, శ్రీను, సాంబయ్య, సత్తార్, రామరాజు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ పోరాటాలతోనే మెస్‌చార్జీల పెంపు

సింగరేణి(కొత్తగూడెం): విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచిందని జిల్లా కార్యదర్శి బి.వీరభద్రం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతం పెంచడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అయితే, హాస్టళ్లు, గురుకులాల్లో మిగతా సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.

రీజినల్ క్రీడా పోటీలు ప్రారంభం

ఇల్లెందు: వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన రీజినల్ స్థాయి చెస్ క్యారమ్స్ క్రీడా పోటీలను ఏరియా జీఎం జాన్ ఆనంద్ ప్రారంభించారు. శనివారం ఇల్లెందు సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన ఈ క్రీడాపోటీలలో చదరంగం ప్రపంచ ఆటల్లో ఖ్యాతి గడించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం బి.వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ.మోహన్‌రావు, జాన్‌వెస్లీ, గుర్తింపు సంఘం కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, క్రీడల సమన్వయ కర్త రమేష్‌సింగ్, అన్వర్ పాల్గొన్నారు.

అమరుల త్యాగం వృథా కాదు

టేకులపల్లి: పేద ప్రజల కోసం అసువులు బాసిన అమరుల త్యాగం వృథా కాదని సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ నాయకులు భూక్యా హర్యా, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ అన్నారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని బద్ద తండాలో అమరవీరుల వర్ధంతి సభలో అమరులకు నివాళులర్పించారు. నర్సింగ్, ఎట్టి నరసింహారావు, కీర్యా, బాలాజీ పాల్గొన్నారు.

ఇల్లెందురూరల్: మండలంలోని పోచారంతండా గ్రామంలో ప్రజాపంథా ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. నాయకులు ఆజ్మీర బిచ్చా, బుర్ర వెంకన్న, లక్ష్మయ్య, వాంకుడోత్ శంకర్, దేవా, సత్యం, సమ్మయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు: మండలంలోని పలు గ్రామాల్లో అమరవీరులకు సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉమర్, మండల కార్యదర్శి వల్లోజి రమేష్, తెల్లం వెంకటేశ్వర్లు, నర్సమ్మ, సీతయ్య, పార్వతమ్మ పాల్గొన్నారు.

సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు: మండల కేంద్రంలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, దళారీ వ్యవస్థను అరికట్టాలని డిమాండ్ చేస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ గుగులోత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కె.స్వాతి బిందుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పత్తి సబ్ మార్కెట్ యార్డులో గిరిజనేతరులు దళారీ వ్యవస్థగా మారి సిండికేట్‌తో రైతులకు మాయమాటలు చెప్పి పత్తి కొనుగోళ్లు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బజారును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ నాగేశ్వరరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపి క్రిష్ణ, భావ్‌సింగ్, సాయి, లక్ష్మణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

గోదారమ్మను తిరిగి రప్పించరూ..

తొమ్మిదేళ్లుగా మాటలకే పరిమితమైన జలసవ్వడి

- అటవీ, రెవెన్యూ వివాదంతో దూరమైన పట్టాలు
- ఏసీ గోదాంలు లేక రైతుల అవస్థలు
- నేడు ఇల్లెందుకు మంత్రులు
- సమస్యలపై స్పందించాలని అన్నదాతల ఆకాంక్ష



సరైన నీటివనరు లేక అరుదుగా అలుగు పోసే చల్లసముద్రం పెద్దచెరువు

ఇల్లెందురూరల్: వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన బొగ్గుట్ట(ఇల్లెందు) దశాబ్దాలుగా పాలకుల చిన్నచూపుకు గురవుతూనే ఉంది. ఏజెన్సీని సస్యశ్యామలం చేసే లక్ష్యంగా నియోజకవర్గ పరిధిలో శంకుస్థాపన జరిగిన సీతారామ ప్రాజెక్టు జలసవ్వడులు పలు కారణాలతో దారి మళ్లాయి. వాటిని తిరిగి రప్పిస్తామని తొమిదేళ్లుగా పెద్దలు మాటలు నీటిమూటలే అయ్యాయి. ఇదే స్థానిక రైతుల మనుగడకు పెద్ద అవరోధంగా మారింది. నేడు (ఆదివారం) ఇల్లెందుకు వస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి దారి మళ్లిన గోదావరి జలాలను తమ దరికి చేర్చేలా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు.

జలసవ్వడి కోసం ఆశగా..

నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం రోళ్లపాడు వద్ద 2016లో సీతారామ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ప్రారంభించిన సమయంలో గోదావరి జలాల తరలింపుపై స్పష్టతనిచ్చారు. దీని ప్రకారం అశ్వాపురం మండలంలో నిర్మించిన ఆనకట్ట ద్వారా గోదావరి నీటిని ఎత్తిపోతలు, గ్రావిటీ కెనాల్ ద్వారా ముందుగా కిన్నెరసాని రిజర్వాయర్‌కు తీసుకొస్తారు. కిన్నెరసాని దగ్గర ఎత్తిపోతలు చేపట్టి అనిశెట్టిపల్లి దగ్గరున్న పాలవాగు చెరువులో పోస్తారు. అక్కడి నుంచి రాజీవ్‌సాగర్ ఎత్తిపోతల పథకం కోసం వేసిన భూగర్భ పైపులైన్ల ద్వారా టేకులపల్లి మండలం రోళ్లపాడు చెరువు వరకు చేరుకుంటాయి. రోళ్లపాడును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మారుస్తూ నీటి నిల్వ సామర్థ్యం 10.61 టీఎంసీలకు పెంచాలని సీతారామ ప్రాజెక్టు తొలి డిజైన్‌లో పొందుపర్చారు. ఇక్కడి నుంచి ఇల్లెందు ఏజెన్సీకి, అటు నుంచి ఖమ్మం వరకు గోదావరి జలాలను తరలించాలన్నది తొలి ప్రణాళిక. కానీ ఆ తరువాత ఏం జరిగిందో కానీ గోదావరి జలాలు మాత్రం ఇల్లెందు ఏజెన్సీకి దూరమయ్యాయి. కానీ ఇటీవల అమాత్యుల ప్రకటనలు రైతుల్లో ఆశలు చిగురింపచేశాయి. ఇల్లెందుపై స్పష్టమైన అవగాహన కలిగి ఉన్న అమాత్యులు తుమ్మల, పొంగులేటి రోళ్లపాడుపై స్పష్టతనిస్తారని అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఫీడర్ లేక అవస్థలు

ఇల్లెందు ఏజెన్సీలో సరైన నీటివనరులు లేక రైతులు ఆకాశపాయ, బోర్లు, బావుల ఆధారంగా వ్యవసాయం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆరు మండలాలకు విద్యుత్ సరఫరా చేసే ఇల్లెందు 132 కేవీ సబ్‌స్టేషన్‌కు బూడిదంపాడు గ్రిడ్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోంది. కానీ దీనికోసం గ్రిడ్ నుంచి ఇల్లెందు సబ్‌స్టేషన్‌కు రెండు ఫీడర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఒకే ఫీడర్‌తో పనికానిచ్చేస్తున్నారు. ఫలితంగా ఏ చిన్న సమస్య ఎదురైనా ప్రత్యామ్నాయం లేక మరమ్మతులు పూర్తయ్యే వరకు ఆరు మండలాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. మంత్రులు తక్షణం చర్యలు తీసుకొని బూడిదంపాడు గ్రిడ్ నుంచి ఇల్లెందు సబ్‌స్టేషన్‌కు ప్రత్యామ్నాయ ఫీడర్ ఏర్పాటుపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

కలగానే రైతుబజార్..



కొమరారం ప్రాంతంలోని బీర తోట

జిల్లాలో కొత్తగూడెం, పాల్వంచ మండలాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతుబజార్‌లు కొనసాగుతున్నాయి. కానీ సుమారు 400 ఎకరాలలో కూరగాయల సాగు విస్తీర్ణం కలిగి ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల మార్కెట్‌లకు కూరగాయలను అధిక మొత్తంలో ఎగుమతి చేస్తున్న ఇల్లెందు మండలంలో ఏళ్లు గడిచినా రైతుబజార్ ఏర్పాటుకు నోచుకోవడం లేదు. ఫలితంగా పండిన పంటను అదే రోజు సుదూర ప్రాంతాలకు తరలించే ప్రయత్నంలో పలువురు రైతులు రోడ్డు ప్రమాదాలలో మృత్యువాత పడిన ఘటనలు అనేకం ఉన్నాయి. కనీసం రైతులు పండించిన ఉద్యాన పంటలను ఒకటి, రెండు రోజులు భద్రపర్చుకొని విక్రయించుకునే వెసులుబాటు కోసం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏసీ గోదాం ను ఇల్లెందు మండలంలో నిర్మించేలా కృషి చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

ఏళ్లుగా తప్పని ఎదురుచూపులు

దశాబ్దాలుగా భూ సమస్యలతో నలిగిపోతున్న అన్నదాతలకు గత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ రికార్డుల శుద్ధీకరణ కూడా పరిష్కారం చూపలేకపోయింది. అప్పటి వరకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉన్న రైతులు కూడా ధరణి నిబంధనలతో ఆ హక్కును కూడా కోల్పోయారు. కేవలం అటవీ, రెవెన్యూ భూములకు స్పష్టమైన సరిహద్దులు లేక అధికారులు కూడా సమస్యను పెండింగ్‌లో పెడుతున్నారు. దీంతో వేలాది మంది రైతులు పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందలేకపోతున్నారు. కొత్త ప్రభుత్వమైనా తమ బాధలు ఆలకించి పరిష్కరిస్తుందేమోనన్న చిన్న ఆశతో ఏడు నెలలుగా ఎదురుచూస్తున్నారు. అమాత్యులు భూమి పట్టాలపై స్పష్టతనిచ్చి న్యాయం చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పాల్వంచలో ఆరు కొనుగోలు కేంద్రాలు

పాల్వంచరూరల్: రైతులు ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మండలంలో ఐదు, జీసీసీ ద్వారా ఒక్కటి మొత్తం ఆరు కొనుగోలు కేంద్రాలను రెండు రోజుల్లో ఏర్పాటు చేయనున్నట్లు సొసైటీ కార్యదర్శి శ్రీను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని ప్రభాత్‌నగర్, కారెగట్టు, సంగం, సోములగూడెం, పట్టణ పరిధిలోని గుడిపాడు, జీసీసీ ద్వారా దంతలబోరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

గిరిజన గురుకుల ప్రిన్సిపాల్‌గా శ్యామ్‌కుమార్



శ్యామ్‌కుమార్

పాల్వంచరూరల్: మండల పరిధిలోని కిన్నెరసాని డ్యామ్‌సైడ్‌లోని గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా సుతకాని శ్యామ్‌కుమార్ బదిలీపై వచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఈడబ్ల్యూఎస్ కోటాను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెంఅర్బన్: జనవరి – 2025 లో జరగనున్న జేఈఈ మెయిన్స్‌కు హాజరయ్యే ముస్లిం విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షుడు యాకూబ్‌పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో దరఖాస్తు చేసుకున్నట్లతే 10 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని, విద్యార్థులు వారి సమీప మీసేవ కేంద్రంలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 28 వరకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కూనంనేని

సుజాతనగర్: సీసీఐ ద్వారా రైతులు పత్తిని అమ్ముకుని ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. సుజాతనగర్‌లోని మంజీత్ కాటన్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పత్తికి మద్దతు ధర రూ.7,521 ప్రకటించిందని, తేమ శాతం తక్కువగా ఉండేలా రైతులు చూసుకోవాలన్నారు. తేమ శాతం పేరుతో రైతులను వెనక్కి పంపించకుండా ఇబ్బందులకు గురి చేయవద్దని, మార్కెట్ కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, నాగా సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ భారతి, ఏపీఎం మీరాంబీ, ఏపీఓ చందర్, ఏఓ నర్మద, నాయకులు భూక్యా దస్రు, జక్కుల రాములు, తాళ్లూరి ధర్మారావు, కొమారి హనుమంతరావు, బొడ్డు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

మునగతో ఆరోగ్యం, ఆర్థిక లాభాలు



మునగ పంటను పరిశీలిస్తున్న అధికారులు

టేకులపల్లి: టేకులపల్లి మండలంలో మునగ సాగుపై రైతుల స్పందన అభినందనీయమని , మునగ సాగుతో ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా లాభాలు ఉన్నాయని ఇల్లెందు ఏడీఏ గుగులోత్ లాల్‌చంద్ అన్నారు. ఈమేరకు శనివారం ఆయన మండలంలోని సులానగర్ గ్రామంలో సూరేపల్లి గోపీచంద్ ఆరెకరాల్లో సాగు చేస్తున్న మునగ పంటను పరిశీలించారు. మొక్కలపై కొనలు తుంచాలని దానితో కొమ్మలు ఎక్కువగా వచ్చి దిగుబడి పెరుగుతుందని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలో వెయ్యి ఎకరాల్లో మునగ సాగు లక్ష్యంగా సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నారని, ఇప్పటికే 40 ఎకరాలకు పైగా మునగ మొక్కలు వేశారన్నారు. జాబ్ కార్డు ఉండి ఆసక్తితో ముందుకు వస్తే ఉపాధి హామీ పథకంతో మునగ మొక్కలు అందజేస్తామన్నారు. ఆయుర్వేదంలో చెట్టు, వేరు, కాండం, ఆకులు, పువ్వులు, ఫలాలు వంటి అన్ని భాగాలను ఔషధాల తయారీలో వినియోగిస్తారన్నారు. ఏఓ నీరుడు అన్నపూర్ణ, ఏఈఓ వై.శ్రావణి రైతులు ఉన్నారు.

తహసీల్ ఎదుట ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జూలూరుపాడు: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేందుకు అంగన్‌వాడీ టీచర్లను తీసుకోవాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్ ఎదుట అంగన్‌వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా లలిత మాట్లాడుతూ... కుటుంబ సర్వే కోసమని అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజులు శిక్షణ ఇచ్చి మెటీరియల్ అప్పగించి తరువాత వెనక్కి తీసుకోవడం సరికాదన్నారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. పద్మ, సునీత, నాగమణి, రాజ్యం, పార్వతి ఉన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జూలూరుపాడు: ఆటో కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) జిల్లా సహాయ కార్యదర్శి వై.గోపాల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీయూసీఐ, రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్(జేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 5న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నా వాల్‌పోస్టర్లను శనివారం జూలూరుపాడులో ఆటో కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. టీయూసీఐ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు రాయల సిద్దు, కార్మికులు కంగాల రంజిత్, మోటపోతుల ఆనంద్, దిబ్బెందుల నరేష్, నేలాల నవీన్, కామేశ్వరరావు, నరసింహారావు, గుగులోత్ కిషన్, సాయిరాం, మధు పాల్గొన్నారు.

కార్తీకమాసం పూజలు ప్రారంభం



పాండురంగ భజన మందిరంలో..

కొత్తగూడెంటౌన్: కార్తీకమాసం శనివారం నుంచి ప్రారంభం కావడంతో ఆలయాల్లో, ఇళ్లల్లో పెద్ద ఎత్తున పూజలను నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ విజయ విఘ్నేశ్వరస్వామి దేవస్థానం(గణేష్‌టెంపుల్), బూడిదగడ్డబస్తీలోని శ్రీ మహాంకాళి అమ్మవారి ఆలయంలో, రామవరంలోని శ్రీ సీతారామహనుమాశ్శివాలయంలోనూ, పలు ఆలయాల్లో అభిషేకాలు, పూజలను నిర్వహించారు. కొత్తగూడెం పాండురంగ భజనమందిరం ఆలయంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె.సులోచన, మొక్కల రాజశేఖర్, పండిత్ దినేష్‌కుమార శర్మ, ముత్యాల హనుమంతరావు, యోగా గురువులు గుమలాపురం సత్యనారయణ, కోచ్చర్ల కమలారాణి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న యాజమాన్యం

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని త్రివేణి పాఠశాలలో శనివారం 8వ తరగతి పూర్తి చేసి ప్రస్తుతం ఐఐటీ చదువుతున్న వి.లక్ష్మీ రిషిత రచించిన 'ద మెకామాటో డాన్ ఇన్ ఫ్యూచర్' పుస్తకాన్ని విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీరిషితను అభినందించారు. డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వై.వి.సురేష్, శ్రీనివాస సింగ్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, తల్లిదండ్రులు వనమా సురేష్,అపర్ణలు పాల్గొన్నారు.

రేపు హెడ్డాఫీస్ వద్ద ధర్నా

సింగరేణి(కొత్తగూడెం): బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు స్కిల్డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సింగరేణి హెడ్డాఫీస్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (ఎస్‌సీకేఎస్) నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా రుద్రంపూర్‌లోని సీహెచ్‌పీలో కన్వేయర్ బెల్ట్‌మీద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు అన్‌స్కిల్డ్ వేతనాలు చెల్లిస్తున్నారని, యాజమాన్యం వేతనాలు పెంచకుండా వారిని శ్రమదోపిడీకి గురిచేస్తున్నారన్నారు.

ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ విజేతగా పోలీస్ జట్టు



ట్రోఫీ అందుకుంటున్న ఎస్సై రాణా ప్రతాప్

జూలూరుపాడు: మండల కేంద్రం జూలూరుపాడులో శనివారం పోలీస్, జర్నలిస్టుల మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ విజయవంతమైంది. ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జూలూరుపాడు ఎస్సై బి.రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల జట్ల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ మ్యాచ్‌లో పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టు కెప్టెన్ ఎస్ఐ రాణా ప్రతాప్‌కు సీనియర్ జర్నలిస్టులు టోఫీ అందజేయగా, రన్నరప్‌గా నిలిచిన జర్నలిస్టు జట్టుకు ఎస్సై రాణా ప్రతాప్, ఏఎస్సై తిరుపతిరావులు ట్రోఫీ ఇచ్చారు. జర్నలిస్టులు ఎస్‌కె.ఖాసీం, శివమూర్తి, బాపట్ల మురళీ, సవడం వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, ప్రభాకర్, గోపాల్‌రావు, జానీ, వెంకటేశ్వర్లు, కాళ్లూరు ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, సిద్దిక్, నాగరాజు, రత్నకుమార్, ఆదామ్, గోపి, రమేష్, నరసింహారావు, కానిస్టేబుల్ మురళీ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఇల్లెందు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

- హాజరుకానున్న మంత్రులు తుమ్మల, పొంగులేటి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

ఇల్లెందు: ఇల్లెందు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరగనుంది. ఇల్లెందు మార్కెట్ యార్డులో జరిగే కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని ఎమ్మెల్యే కోరం కనకయ్య వెల్లడించారు. ఇల్లెందులోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ సాయంత్రం 5గంటలకు మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని, మంత్రులతో పాటు ఎంపీ బలరాంనాయక్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఆయన 44మందికి రూ.13.08లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆతర్వాత ఇల్లెందు స్టేషన్ బస్తీ, సీఎస్‌పీ బస్తీ ఖబరస్తాన్లను ఎమ్మెల్యే కనకయ్య పరిశీలించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, నాయకులు యదళ్లపల్లి అనసూర్య, పులిగళ్ల మాధవరావు, చీమల నాగరత్నమ్మ, మండల రాము, డానియేల్, పులి సైదులు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, గండె సదానందం, ఎట్టి హరికృష్ణ, ఆరెం కిరణ్, కొక్కు నాగేశ్వరరావు, పత్తి స్వప్న, ఆజమ్, నవీన్, రవి, గౌస్, హబీబ్, జానీ, గనీ, యాకూబ్, ఖమర్, ఆసిఫ్ పాల్గొన్నారు.

మార్కెట్ చైర్మన్‌గా బానోతు రాంబాబు

ఇల్లెందు మార్కెట్ నూతన చైర్మన్‌గా బానోతు రాంబాబు ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. చైర్మన్‌గా మండలంలోని మాణిక్యారానికి చెందిన రాంబాబు, వైస్ చైర్మన్‌గా బయ్యారానికి చెందిన బిజ్జ వెంకటేశ్వర్లుతో పాటు 14మంది డైరెక్టర్లను ఇటీవల నియమించారు. గత రెండేళ్లుగా మార్కెట్‌కు పాలకవర్గం లేకపోగా, తాజాగా ప్రకటించారు. డైరెక్టర్లుగా జార సమ్మక్క, బానోతు జింకు, కుంజ వసంతరావు, వూకె బుచ్చయ్య, బొల్లి రాజు, భూక్యా శివలాల్, గుగులోతు గబ్రూ, మాలోతు భావ్‌సింగ్, భూక్యా అశోక్, జిగట వెంకన్నతో పాటు ఇల్లెందు పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, కొత్తగూడెం ఏడీఏ, మున్సిపల్ చైర్మన్ ఉంటారు. అలాగే, ఇద్దరు లైసెన్స్ దారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఇల్లెందులో సీపీఎం జిల్లా మహాసభలు

- వచ్చేనెల 20, 21వ తేదీల్లో నిర్వహణ



మాట్లాడుతున్న కనకయ్య

ఇల్లెందు: సింగరేణి పుట్టినిల్లు, పోరాటాల పురిటిగడ్డ అయిన ఇల్లెందులో తొలిసారి సీపీఎం జిల్లా మహాసభల నిర్వహణకు నిర్ణయించారు. వచ్చే నెల 20, 21వ తేదీల్లో జరగనున్న సభల వివరాలను సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య శనివారం ఇల్లెందులో వెల్లడించారు. జిల్లాలో ప్రజల సమస్యలపై చేపట్టిన పోరాటాలను సమీక్షించుకుని, భవిష్యత్ కార్యాచరణను మహాసభల్లో రూపొందిస్తామని తెలిపారు. ఇప్పటికే శాఖ మహాసభలు నిర్వహించగా, ఈ నెల 15 నుంచి 30 వరకు మండల మహాసభలు నిర్వహిస్తామని, ఆతర్వాత జిల్లా మహాసభల నిర్వహణకు ఏర్పాట్లుచేయనున్నట్లు వెల్లడించారు. ఈ సభల విజయవంతానికి ఈ నెల 9న ఆహ్వాన సంఘాన్ని నియమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, అబ్దుల్ నబీ, ఆలేటి కిరణ్, మోహన్‌రావు, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా సమాధుల పండుగ

క్రైస్తవులు తమ పూర్వీకులను స్మరించుకునే సమాధుల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమాధులను విద్యుద్దీపాలతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వారిని స్మరించుకుంటూ దానాలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



టేకులపల్లి: సులానగర్‌లో..



పాల్వంచలో..



ఇల్లెందురూరల్: మామిడిగూడెం గ్రామంలో..